గురువారం
9 ఏప్రిల్ 2026
సంపుటి: 18 సంచిక:84
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal


## లెబనాన్‌పై వైమానిక దాడులు

10 నిమిషాల్లో 100 చోట్ల పేలుళ్లు
భవన సముదాయాలు, సాధారణ గృహాలు నేలమట్టం
వందలాది మంది మృతి.. వేలాది మంది క్షతగాత్రులు
లెబనాన్‌పై దాడులు ఆగవు: నెతన్యాహు



2లో

## విద్యార్థులే దేశ భవిష్యత్

సమాజం కోసం ఆలోచిస్తూ బాధ్యతగా పనిచేయాలి
ఎయు శతాబ్ది ఉత్సవాల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) : విద్యార్థులే దేశ భవిష్యత్తు అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సమాజం కోసం ఆలోచిస్తూ బాధ్యతతో పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన మహా సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. సిఆర్.రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్, సివి.రామన్ వంటి మహనీయులు తమ మేధస్సుతో ఈ విశ్వవిద్యాలయాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లారని, అలాంటి గొప్ప వారసత్వాన్ని కొనసాగించడం విద్యార్థుల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థి దశ జీవితంలో అత్యంత ముఖ్యమైందని, ఇదే భవిష్యత్తు దిశను నిర్ణయించే కాలమన్నారు. సమస్యలను ఎదుర్కొనే ధైర్యం, సమాజానికి ఉపయోగపడే బాధ్యత విద్య అందిస్తుందని తెలిపారు. ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు ఉందని నెల్సన్ మండేలా చెప్పిన మాటలను గుర్తుచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జ్ఞానదీపంగా ప్రకాశిస్తూ నిలవాలని, ప్రతి రంగంలో విద్యార్థులు నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. తన స్నేహితుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఇక్కడే అణు భౌతిక శాస్త్రంలో ఉన్నత విద్య అభ్యసించాడని, ఈ విశ్వవిద్యాలయంలోని ఆచార్యుల గొప్పతనం గురించి ఆయన ద్వారా తెలుసుకున్నానని తెలిపారు. యువత ధైర్యంగా కలలు కనాలని, నిరంతర

వివరాలు2లో..

22ఎ నుంచి ఇనాం

## భూముల తొలగింపు

వచ్చే మార్చి నాటికి 1.12 కోట్ల పాస్ పుస్తకాల పంపిణీ
- రెవెన్యూ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు



అమరావతి : రాష్ట్రంలోని 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఎ నుంచి తొలగిస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ శాఖపై సమీక్షా సమావేశాన్ని ఆయన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం ఈ విషయం తెలిపారు. ఇతర సర్వీస్ ఇనాంలోని మరో లక్ష ఎకరాల భూములకూ విముక్తి కల్పించనున్నారు. దీని కోసం కొత్తగా చట్టం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. 2019లో సర్వీస్ ఇనాం భూములకు సంబంధించి నాడు ఆర్డినెన్స్ జారీ చేసినప్పటికీ, తరువాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆర్డినెన్స్ మరుగున పడిందన్నారు. రాష్ట్రం లో వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వే (2.0)ను పూర్తి చేసి 1.12 కోట్ల కొత్త పట్టా దారు పాసు పుస్తకాలను రైతులకు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.గత ప్రభుత్వం రీ సర్వే పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాలు సష్టించిందన్నారు. రీ సర్వే 2.0లో భాగంగా ఇప్పటికి 6,976 గ్రామాల్లో సర్వే పూర్తి కాగా, వీటితో 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరుగుతోందన్నారు. సర్వే పూర్తయిన మిగిలిన 1,259 గ్రామాలకు సంబంధించి 9 లక్షల పాసు పుస్తకాలను ఈ ఏడాది జూలై నాటికి పంపిణీ చేయాలని ఆదేశిం చారు. అలాగే వచ్చే ఏడాది మార్చి నాటికి రీ సర్వేతో పాటు, పాసు పుస్తకాల పంపిణీ వంద శాతం పూర్తి కావాలని ఆదేశించారు. దీని కోసం నెలవారీ లక్ష్యాలను సిద్ధం చేసుకుని కార్యాచరణ అమలు చేయాలన్నారు. జూలై తరువాత మార్చి లోపు 80 లక్షల పాసు పుస్తకాల పంపిణీ జరగాలని స్పష్టం చేశారు. తప్పులకు ఆస్కారం లేకుండా పాసు పుస్తకాలివ్వాలని సిఎం సూచించారు.ఇంటి స్థలం పట్టా ఉంటే రిజిస్ట్రేషనరాష్ట్రంలో 2016కు ముందు ఏదైనా ప్రభుత్వ గృహనిర్మాణ పథకంలో పట్టా పొందిన ప్రతి ఇంటికీ రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. దీంతో దాదాపు 75 లక్షల పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది. 2016 ముందు పట్టా కలిగిన యజమాని, నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు, విక్రయించేందుకు, గిఫ్ట్ డీడ్‌గా ఇచ్చేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఫ్రీ హోల్డ్ కింద 13.59 లక్షల ఎకరాల భూమి ఉండగా, ఇందులో అర్హత కలిగిన 9.25 లక్షల ఎకరాలపై భూ యజమానులకు త్వరలో పూర్తిగా యాజమాన్య హక్కులు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ప్రతీ రెవెన్యూ రికార్డును డిజిటలైజ్ చేయాలని, భూ యజమానికి మొబైల్‌కి సాఫ్ట్ కాపీ పంపించాలని సూచించారు. ఈ కేవైసీ అనంతరం రికార్డులను బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రపర్చాలని ఆదేశించారు. భూ యజమానులు ఆధార్, ఈ కేవైసీ ఇచ్చి రికార్డ్ లాకింగ్ చేసుకునే సౌలభ్యం కల్పించాలన్నారు. దీంతో యజమానికి తెలియకుండా రిజిస్ట్రేషన్ సాధ్యం కాదని తెలిపారు. ప్రజల భూములకు రికార్డ్ లాకింగ్

వివరాలు2లో..

## నేడే పోలింగ్

కేరళంలో 140, అసోంలో 128, పుదుచ్చేరిలో 30 స్థానాలు



గువాహటి/ తిరువనంతపురం/ పుదుచ్చేరి, ఏప్రిల్ 8: అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో గురువారం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఎన్నికల అధికారులు పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అసోంలోని 128 స్థానాలకు 722 మంది, కేరళలోని 140 స్థానాలకు 883 మంది, పుదుచ్చేరిలోని 30 స్థానాలకు 294 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. కోట్లాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.మొత్తం 298 అసెంబ్లీ స్థానాలకు గాను 1,899 మంది అభ్యర్థుల భవితవ్యం పోలింగ్‌తో తేలనుంది. అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంపై ధీమాగా ఉండగా, కాంగ్రెస్ కూటమి గట్టి పోటీ ఇస్తోంది. కేరళలో ఎల్డీఎఫ్, యూడీఎఫ్, ఎన్డీయే కూటముల మధ్య త్రిముఖ పోరు సాగుతోంది. పుదుచ్చేరిలో ఎన్డీయే, డీఎంకే, టీవీకే కూటములు తమ అదష్టాన్ని పరీక్షించుకుంటున్నాయి. ఈ మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు మే 4వ తేదీన వెలువడనున్నాయి. గోవాలోని పోండా అసెంబ్లీ స్థానానికి జరగాల్సిన ఉపఎన్నికను బాంబే హైకోర్టు రద్దు చేసింది.

## దిగొచ్చిన ముడిచమురు ధరలు

ధరల తిరోగమనంతో తగ్గనున్న భారత్ ఒత్తిళ్లు





న్యూఢిల్లీ, ఏప్రిల్ 8: అమెరికా–ఇరాన్‌ల మధ్య కాల్పుల విరమణ ప్రకటన ముడిచమురు ధరలు భారీగా తగ్గేందుకు కారణమైంది. బుధవారం ప్రకటన వెలువడగానే ముడిచమురు ధరలు ఒక్కసారిగా 13 నుంచి 15 శాతానికిపైగా పడిపోయాయి. బ్రెంట్ ధరలు బ్యారెల్‌కు 94–95 డాలర్ల వద్దకు చేరాయి. హోర్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటుందనే అంచనాల వల్ల ఒక్కసారిగా రవాణాపై ఉన్న ఆందోళనలు తగ్గాయి.ముడిసరుకులు తగ్గుతాయనే అంచనాలతో బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్, ఐఓసీ సంస్థల షేర్ల లో

వివరాలు2లో..


## త్వరలో 5 కిలోల సిలిండర్లు.. కిరోసిన్ పంపిణీ

గ్రామాలకు సిలిండర్ల డెలివరీలో జాప్యంపై దృష్టి
జేసీలతో మంత్రి మనోహర్




అమరావతి: ఎల్‌పీజీ ఏజెన్సీలతో సంయుక్త కలెక్టర్లు నిత్యం సమీక్షించాలని.. ప్రజలను ఇబ్బంది పెడుతూ గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ల డెలివరీలో జాప్యం జరుగుతోంది. బుకింగ్స్, డెలివరీలను రోజూ అప్‌డేట్ చేసే వ్యవస్థ అందుబాటులోకి రావాలి' అని చెప్పారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, రబీ ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై బుధవారం ఆయన కమిషనరేట్ నుంచి జిల్లాల సంయుక్త కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులు, ఆయిల్ సంస్థలు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్రం 5 కిలోల సిలిండర్ల పంపిణీకి చర్యలు తీసుకుంటోంది. అవసరమైనవారికి వీటిని మార్గదర్శకాల ప్రకారం పంపిణీ చేయాలి. కిరోసిన్

వివరాలు2లో..



పశ్చిమాసియా

## యుద్ధానికి తాత్కాలిక బ్రేక్

రెండువారాల పాటు కాల్పుల విరమణ
ఇరాన్ 10 షరతులకు అమెరికా అంగీకారం
కాల్పుల విరమణ అమలులో ఉన్నప్పటికీ గల్ఫ్ దేశాలపై క్షిపణులు
లావన్ దీవిపై దాడికి ప్రతిగా దాడులు చేశామని ఇరాన్ స్పష్టీకరణ..
మరోవైపు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులకు మండిపాటు.. మళ్లీ హోర్ముజ్ క్లోజ్
ఇరాన్‌కు ఆయుధాలిస్తే 50% సుంకాలు: ట్రంప్ హెచ్చరికలు



వాషింగ్టన్/టెహ్రాన్, ఏప్రిల్ 7: అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు తాత్కాలికంగా సద్దుమణిగాయి. రెండు వారాల పా టు కాల్పుల విరమణకు బుధవారం ఇరు దేశాలు అంగీకరించాయి. దీంతో 40 రోజులుగా కొనసాగుతున్న భీకర పోరుకు తాత్కా లిక విరామం లభించింది. ఇరాన్‌కు ట్రంప్ విధించిన గడువుకు 90 నిమిషాల ముందు కాల్పుల విరమణ (సీజ్ ఫైర్) నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాలకూ అమెరికా సానుకూలంగా స్పందించింది.మరోవైపు, అమెరికా ప్రతిపాదించిన 15 అంశాలను సమీక్షిస్తున్నట్లు ఇరా న్ స్పష్టం చేసింది. హోర్మూజ్

వివరాలు2లో..

## జగన్ నోట మళ్లీ మావిగన్..



అమరావతి : రాష్ట్ర ప్రయోజనాల కోసమే మావిగన్‌ను సూచించామని, దానివల్ల రాష్ట్ర ప్రజలపై ఎటువంటి రుణభారమూ పడదని మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆయన బుధవారం స్థానిక నియోజకవర్గ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలిరోజు నుండే మావిగన్ కారిడార్ ప్రారంభమవుతుందని తెలిపారు. అక్కడ రూ.20 వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని సదుపాయాలూ వస్తాయని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పోర్టు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రూ.110 కిలోమీటర్ల జాతీయ రహదారి ఉందని అన్నారు. దీనివల్ల రాజధాని శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అమరావతిలో కనీస మౌలిక వసతులకు రెండు లక్షల కోట్లు ఖర్చవుతాయని, ఎన్నేళ్లకు పనులు పూర్తవుతాయో కూడా తెలియదని అన్నారు. అప్పటికీ నిర్మాణ వ్యయం ఇంకా పెరుగుతుందని, దానివల్ల రుణమూ ఎక్కువ అవుతుందని పేర్కొన్నారు. అసలు రాజధాని ఎప్పటికి పూర్తవుతుందో తెలియదని అన్నారు. మావిగన్‌కు చంద్రబాబు ససేమిరా అంటున్నారని, కాంట్రాక్టర్లకు పెద్దఎత్తున మొబిలైజేషన్ అడ్వాన్సులు, వాటి నుండి కమీషన్లు

వివరాలు3లో..

# పశ్చిమాసియా యుద్ధానికి తాత్కాలిక బ్రేక్

మొదటి పేజీ తరువాయి

జలసంధిని తెరిచేందుకూ అంగీకరించింది. అయితే, నౌక ల రవాణా నియంత్రణ తమ సైన్యం పరిధిలోనే ఉంటుందని స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై దాడుల హెచ్చరికలను వెనక్కి తీసుకున్నారు. హోర్ము జ్ జలసంధిని తక్షణం తెరిస్తేనే సీజ్‌ఫైర్ అమలవుతుందని షరతు విధించారు. సీజ్‌ఫైర్ తర్వాత ఇరాన్‌కు ఆయుధ సంపత్తిని సమకూర్చే దేశాలపై 50శాతం సుంకా లు విధిస్తామని ప్రకటించారు. మరోవైపు, సీజ్‌ఫైర్ అమలులో ఉన్నప్పటికీ కువైట్, యూఏ ఈ, సౌదీపై క్షిపణుల దాడులు చేసిం ది. తమ దేశంలోని లావన్ చమురు శుద్ధి కేంద్రంపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దా డులకు ప్రతిగా, తాము గల్ఫ్ దేశాలపై దాడులకు పాల్పడినట్లు స్పష్టం చేసింది. మరో వైపు, అమెరికా కాల్పుల విరమణను తాము స్వాగతిస్తున్నామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారుఅయి తే, ఆ కాల్పుల విరమణ లెబనాన్‌కు వర్తించదని స్పష్టం చేశారు. తాము లెబనాన్‌ను వది లిపెట్టబోమని, దాడులు కొనసాగుతూనే ఉంటాయని ప్రకటించారు. హెజ్బొల్లా స్థావరాలను పూర్తిగా నేలమట్టం చేసేవరకూ యు ద్ధం సాగుతుందని తేల్చిచెప్పారు. ఈ ప్రకటన వెలువడిని కొద్ది గంటలకే లెబనా న్‌లోని 100 చోట్ల ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. దాడుల్లో వందలాది మంది మృతిచెందారు. వేలల్లో క్షతగాత్రులయ్యారు. 1982 తర్వాత తమ దేశంపై జరి గిన అతిపెద్ద దాడి ఇదేనని లెబనాన్ ప్రభు త్వం ప్రకటించింది. జలసంధిపై నియంత్రణపై ఇరాన్ పటుకాల్పుల విరమణకు తాము అంగీకరించినప్పటికీ హోర్ముజ్ జలసంధిపై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ ఖరాకండిగా తేల్చిచెప్పింది. జలసంధి గుండా వెళ్లే నౌకలను తమ సైన్యమే పర్యవేక్షిస్తుందని హుకుం జారీ చేసింది. జలసంధిని దాటే ప్రతి నౌకపై సుమారు 2 మిలియన్ డాలర్ల రవాణా రుసుము (ట్రాన్సిట్ ఫీజు) వసూ లు చేస్తామని స్పష్టం చేసింది. ఈ ఆదాయా న్ని పొరుగు దేశమైన ఒమన్‌తో పంచుకోవడంతోపాటు యుద్ధంలో దెబ్బతిన్న తమ దేశ పునర్నిర్మాణానికి వినియోగించుకుంటామని ప్రకటించిందిఇరాన్ ప్రతిపా దనలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సానుకూలంగా స్పందించడం గమనార్హం. కానీ, ఒమన్ మాత్రం హోర్ముజ్ జలసంధి నుంచి ట్రాన్సిట్ ఫీజు (రవాణా రుసుము) తమకు అవసరం లేదని ప్రకటించింది. ఇరాన్ ప్రతిపాదనను ఆ దేశం వ్యతిరేకించింది. ట్రంప్ కూడా జలసంధి నుంచి ట్రాన్సిట్ ఫీజులో వాటా కోరుకుంటున్నప్పటికీ, ఇరాన్ అందుకు ఒప్పుకునే అవకాశం లేదని అంతర్జాతీయవ విశ్లేషకులు చెప్తున్నారు. ఇరాన్ ప్రాధేయపడింది: అమెరికా రక్షణశాఖకాల్పుల విరమణ కోసం ఇరాన్ ప్రాధేయపడిందని అమెరికా రక్షణ మంత్రి హెగ్సె త్ వ్యాఖ్యానించారు. తమ సైనికచర్యలు పటిష్ఠంగా సాగడం వల్లే ఇరాన్ వెనక్కి తగ్గిందని తెలిపారు. తమ సైన్యం నిమిషాల్లోనే ఆ దేశా న్ని నామరూపాల్లేకుండా చేయగలదని, కా నీ.. అమెరికా దయతో కాల్పుల విరమణకు అంగీకరించిందని వివరించారు. అమె రికా విధించిన షరతులకు ఇరాన్ ఒప్పుకోకపోతే మరింత తీవ్రంగా దాడులు జరిగేవని పేర్కొన్నారుమళ్లీ హోర్ముజ్ మూసివేతలెబనాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన వైమానిక దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండిం చింది. ఇజ్రాయెల్ దాడులు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని తీవ్రంగా ఖండించింది. అంతేకాదు.. సీజ్‌ఫైర్ ఉల్లంఘనకు నిరసనగా మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసివేసింది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటలకే ఈ పరిణామం చోటుచేసుకోవడం అంతర్జాతీయంగా చర్చనీయాంశమైందిఇస్లామాబాద్ భేటీ కీలకపశ్చిమాసియాలో శాంతిస్థాపన లక్ష్యంతో ఈనెల 10న పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో కీలకమైన దౌత్య సమావేశం జరగనుంది. అమెరికా, ఇరాన్ ప్రభుత్వాల తరఫున పలువురు ప్రతినిధులు భేటీలో పాల్గొంటారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మధ్యవర్తిత్వంలో ఇరుదేశాల ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇరాన్‌ను వెంటనే వీడండి: భారత విదేశీ వ్యవహారాలశాఖఅమెరికా--ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, మళ్లీ యుద్ధం ఎప్పుడు మొదలవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారత్ అందు కే ఇరాన్‌లో ఉంటున్న 7 వేల మంది భారతీయుల విషయంలో అప్రమత్తంగా ఉంది. వారంతా వీలైనంత త్వరగా ఆ దేశాన్ని వీడాలని భారత విదేశీ వ్యవహారాలశాఖ మార్గద ర్శకాలు జారీ చేసింది. ఇరాన్‌లోని భాతరత రాయబార కార్యాలయం అనుమతి లేకుం డా, ఎవరూ అంతర్జాతీయ సరిహద్దుల వద్దకు వెళ్లొద్దని హెచ్చరించింది. అత్యవసర సమయాల్లో ఇండియన్ ఎంబసీ ఎమర్జెన్సీ నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. ఇరాన్‌కు ఆయుధాలిస్తే 50% సుంకాలు: ట్రంప్‌రెండు వారాల కాల్పుల విరమణ ప్రకటన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొ నాల్డ్ ట్రంప్ తన 'ట్రూత్ సోషల్'లో కీల క పోస్ట్ పెట్టారు. ప్రపంచ శాంతికి ఇదో గొప్పరోజు అని పేర్కొన్నారు. పశ్చిమాసియాలో ఇకపై కొత్త వెలుగులు ప్రసరి స్తాయని రాసుకొచ్చారు. ఇరాన్‌లోని వంతెనలు, విద్యుత్ ప్లాంట్లు, కీలకమైన మౌలిక సదుపాయాలపై దాడులు చేయబోమని హామీ ఇచ్చారు. ఇరాన్‌తో పా టు ప్రపంచ దేశాలన్నీ యుద్ధం ముగిసిపోవాలని కోరుకున్నాయని తెలిపారు. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా సాయం చేస్తుందని వెల్లడించారు. ఇరాన్‌తో కుదిరిన తాత్కాలిక ఒప్పందం ఒక గొప్ప మార్పునకు సంకేతమని అభివర్ణించారు. ఇరాన్‌లో కొత్త పాలన ను అమెరికా స్వాగతిస్తున్నదని తెలిపారు. అలాగే, ఇరాన్‌కు ఇకపై ఆయుధాలను సరఫరా చేసే దేశాలకు 50 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారఈ విషయంలో ఎవరికీ ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. ఇరాన్ తన తక్షణం బేషరతుగా యురేనియాన్ని శుద్ధి చేసే ప్రక్రి యను పూర్తిగా ఆపేయాలని హకుం విధించారు. ఇరాన్ అణు స్థావరాలు ప్ర స్తుతం తమ శాటిలైట్ల నిఘాలో ఉన్నాయని గుర్తుచేశారు. యుద్ధం ముగిసినట్లు కాదు: మొజ్తాబా ఖమేనీరెండు కాల్పుల విరమణకు అర్థం యు ద్ధం ముగిసినట్లు కాదని ఇరాన్ సు ప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ స్పష్టం చే శారు. తమ సైనిక చర్యలు, రాజకీయ ఒత్తిళ్ల కారణంగానే అమెరికా వెనక్కి తగ్గిందని పేర్కొన్నారు. ఇది తమ చారిత్రక విజయమని ప్రకటించుకున్నారు. తాము ప్రతిపాదించిన 10 అంశాల ప్ర ణాళికలోని ప్రతి అంశంపై పూర్తిస్థాయి లో చర్చలు జరిగి, వందశాతం ఫలితా లు వచ్చే వరకు యుద్ధం ముగియదని స్పష్టం చేశారు. తమ చేతులు ఇంకా ట్రిగ్గర్‌పైనే ఉన్నాయని, శత్రువు చిన్న తప్పు చేసినా తాము తిప్పికొడతామని తేల్చిచెప్పారు. శత్రుదేశాల దురాక్రమణను ఉపేక్షించబోమని తెలిపారఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాయుద్ధం నిలిపివేత: ఇరాన్, ఇరాక్, లెబనాన్, యెమెన్.. వంటి అన్ని దేశాలపై తక్షణం దాడులను నిలిపివేయాలి. ఇరాన్ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ దాడులను శాశ్వతంగా ఆపేయాహోర్ముజ్ జలసంధి పునఃప్రారంభం: ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని తక్షణం వాణిజ్య నౌకల కోసం తెరవడం. ఇరాన్ సైన్యం నియంత్రణలోనే జలసంధి ఉండాలనే షరతనౌకల రక్షణ ప్రొటోకాల్: జలసంధి గుండా వెళ్లే నౌకల భద్రత, స్వేచ్ఛా రవా ణా కోసం ఇరాన్ సైనిక పర్యవేక్షణలో కొత్త ప్రొటోకాల్ టాన్సిట్ ఫీజు (రవాణా రుసుము): జలసంధి గుండా వెళ్లే ప్రతి నౌకకు సుమా రు 2 మిలియన్ల ట్రాన్సిట్ ఫీజు విధింపు. ఈ ఆదాయాన్ని ఒమన్‌తో పంచుకోవడమే కాకుండా, యుద్ధంలో దెబ్బతిన్న ఇరాన్ మౌలిక సదుపాయాల పునర్నిర్మాణానికి వినియోగ యురేనియం సుసంపన్నత గుర్తింపు: ఇరాన్ అవసరాల కోసం యురేనియం సుసంపన్నత పొందే హక్కును అమెరికాతోపాటు ఇతర దేశాలూ గుర్తించా ఆంక్షల ఎత్తివేత: ఇరాన్‌పై విధించిన అన్నిరకాల ప్రాథమిక, ద్వితీయ ఆర్థిక ఆంక్షలన్నింటినీ అన్ని దేశాలు ఎత్తివేయాలిస్తంభింపజేసిన నిధుల విడుదల: అమెరికా, ఇతర దేశాల్లో ఉన్న ఇరాన్ నిధులను, ఆస్తులను తక్షణమే విడుదల చేయాలి. అన్ని విదేశీ బ్యాంకుల్లో సీజ్ అయిన ఇరాన్ నిధులను బేషరతుగా విడుదల చేయాలి నష్టపరిహారం: యుద్ధం కారణంగా జరిగిన విధ్వంసానికి గాను ఇరాన్‌కు పూర్తిస్థాయిలో పునర్నిర్మాణ నిధులు లేదా నష్టపరిహారం చెల్లించాలి. అమెరికా సైన్యం ఉపసంహరణ: పశ్చిమాసియాలోని అన్ని అంతర్జాతీయ ఒప్పంద భద్రత: పది సూత్రాలతో కూడిన ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమి తి (ఐరాస) ఆమోదించాలి. తద్వారా ఇది అంతర్జాతీయ చట్టం ప్రకారం అమలు చేయాలియూఏఈ, కువైట్‌పై ఇరాన్ క్షిపణులులావన్ చమురు శుద్ధి కర్మాగారంపై తాజాగా అమెరికా, ఇజ్రాయెల్ జరిపిన దాడులకు నిరసనగా ఇరాన్ బుధవారం యూఏ ఈ, కువైట్ దేశాలపై క్షిపణుల వర్షం కురిపించింది. అలాగే, సౌదీ అరేబియాలోని ఈస్ట్-వె స్ట్ ఆయిల్ పైప్‌లైన్‌నూ ఇరాన్ సైన్యం ధ్వం సం చేసింది. హోర్ము జ్ జలసంధి మూతపడటంతో సౌదీకి ఈ పైప్‌లైనే ఎగుమతికి కీలకం. అలాంటి కీలకమైన పైప్‌లైన్‌ను ధ్వంసం చేయడాన్ని సౌదీ తీవ్రంగా ఖండించింది. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొద్ది గంటల్లోనే గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు జరపడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురిచేసిందికాల్పుల విరమణను స్వాగతిస్తున్నాం: భారతఅమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత ప్రభుత్వం స్వాగతించింది. ఈ పరిణామం పశ్చిమాసియాలో శాం తికి అడుగులు పడతాయని ఆకాంక్షించింది. దేశాల మధ్య సమస్యలకు పరిష్కా రం దౌత్యపరమైన చర్చల ద్వారానే సాధ్యమవుతుందని ఉద్ఘాటించింది. నెలన్నర పాటు సాగిన యుద్ధం వల్ల అంతర్జాతీయ ఇంధన సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లు దెబ్బతిన్నాయని గుర్తు చేసింది. హోర్ముజ్ జలసంధి గుండా ఇకపైనౌకల రాకపోకలకు ఆటంకం ఉండకూడదని ఆకాంక్షిం చింది.

## 22ఏ నుంచి ఇనాం భూముల తొలగింపు

మొదటి పేజీ తరువాయి

రక్షణ కవచంగా ఉంటుం దన్నారు. సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్, మంత్రి అనగాని సత్య ప్రసాద్, సీసీఎల్ఏ జయలక్ష్మితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులే దేశ భవిష్యత్

మొదటి పేజీ తరువాయి

కృషి, నిబద్ధతతో నాయకత్వ లక్షణాలను పెంపొందిం చుకోవాలని సూచించారు. భగత్‌సింగ్ వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ సమాజం కోసం జీవించాల్సిన అవసరాన్ని వివరించారు. గుడ్డిగా ఏ సిద్ధాంతాన్నీ నమ్మవద్దని, మంచి లక్షణాలను గుర్తించి స్వీకరించాలని సూచించారు. భారతదేశం స్వయం సమృద్ధి దిశగా పయనిస్తోందని, విద్య, శక్తివంతం, ఆవిష్కరణల దిశగా రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. యువత తమ జ్ఞానాన్ని, ఆలోచనలను సమాజానికి ఉపయోగపడే పరిష్కార మార్గాలను కనుగొనేలా మలచాలని కోరారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జిపి.రాజశేఖర్ మాట్లాడుతూ గత పదకొండు నెలలుగా నిర్వహించిన సాంకేతిక, సాంస్కృతిక, అవుట్‌రీచ్ కార్యక్రమాలను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉన్నత విద్యపై అవగాహన కల్పించే కార్యక్రమాలను పాడేరు, పార్వతీపురం ప్రాంతాల్లో నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

## జగన్ నోట మళ్లీ మావిగన్..

మొదటి పేజీ తరువాయి

పెద్దఎత్తున అందుతుండటమే దీనికి కారణమని అన్నారు. అప్పుల వివరాల్లో తప్పులపై గవర్నర్‌కు ఫిర్యాదురాష్ట్ర అప్పులపై తప్పుడు సమాచారం ఇచ్చారని, శాసనమండలిలో ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బుధవారం లేఖ రాశారు. శాసనమండలిలో ప్రశ్నిస్తే తప్పుడు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. చట్టసభలో సభ్యులను తప్పుదోవపట్టించారని అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన శాసనమండలి సమావేశాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర రుణాలపై ఆర్థికశాఖ ద్వారా తప్పుడు సమాచారం ఇచ్చిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి చట్టసభకు తప్పుడు సమాచారం ఇస్తే అది ప్రభుత్వ ప్రతిష్టను మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని కూడా దెబ్బతీస్తుందని అన్నారు.

## దిగొచ్చిన ముడిచమురు ధరలు

మొదటి పేజీ తరువాయి

పెరుగుదల నమోదైంది. దేశంలో వినియోగించే చమురులో దాదాపు 90 శాతం దిగుమతి చేసుకునే భారత్‌కు ధరల తిరోగమనం ద్రవ్యోల్బణం ఒత్తిళ్లను తగ్గించడంలో కీలకం కానుంది. చమురు ధరలు ఆరేళ్లలో అత్యంత తీవ్రంగా పడిపోయాయని బ్లూమ్‌బెర్గ్ వెల్లడించింది.

## త్వరలో 5 కిలోల సిలిండర్లు.. కిరోసిన్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి

సరఫరాకు కూడా కేంద్రం సిద్ధంగా ఉంది. పాడేరు వంటి ప్రాంతాల్లో కిరోసిన్ అవసరం ఉంటుంది. ఇంకా ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి పంపిణీకి చర్యలు తీసుకోవాలి' అని సూచించారు. ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించామని.. రబీలోనూ అదే స్ఫూర్తి కొనసాగించాలని మంత్రి మనోహర్ అధికారులను కోరారు. 'అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలి. రైతులకు ఇబ్బంది రాకూడదు' అని పేర్కొన్నారు.

## అంగనవాడి కేంద్రాల్లో పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

లిమండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ



వేపాడ, : – ప్రస్తుతం వేసవి దృశ్య అంగనవాడి కేంద్రాల్లో పిల్లల సంరక్షణపై కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అన్నారు. మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలు, సిబ్బందికి అవగాహన కల్పించారు . ఈ సందర్భంగా చిన్నారుల సంరక్షణ, ఆరోగ్య భద్రత, విద్యా చేరికలపై కీలక సూచనలు చేశారు. మూడు సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రతి చిన్నారిని తప్పనిసరిగా అంగనవాడి కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. అలాగే అంగనవాడి కేంద్రాల నుంచి విడుదలైన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని ఆదేశించారు. విద్యార్థుల చేరికల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. వేసవి కాలం దృష్ట్యా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా పిల్లలు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కేంద్రాల్లో చల్లని వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రతి అంగనవాడి కేంద్రంలో పరిశుభ్రత పాటిస్తూ, తాగునీరు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంగనవాడి కేంద్రాలను శుభ్రంగా నిర్వహించడం ద్వారా పిల్లల్లో ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందుతాయని చెప్పారు. పిల్లలకు పోషకాహారం, తాగునీరు, విశ్రాంతి వంటి అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ, ఎంఈఓ ఎన్ నాగభూషణరావు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రామాలయ ప్రారంభోత్సవం

బూర్జ : శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లక్కుపురంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. బ్రహ్మశ్రీ అంపోలు రుద్రకోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారు. ప్రతిష్ఠ అనంతరం పూర్ణాహుతి, యంత్రప్రతిష్ఠ, శాంతి కల్యాణం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## లెబనాన్‌పై వైమానిక దాడులు

1టెల్అవీవ్/బీరుట్, : ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రేరేపి తం చేయడం వల్లే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యక్షంగా ఇరాన్‌పై దాడులకు దిగారని యావత్ ప్రపంచం భావించింది. కానీ, యుద్ధం విషయంలో ఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాలకు లోబడి ట్రంప్ తాత్కాలిక కాల్పుల విరమణ నిర్ణ యం తీసుకున్నప్పటికీ, నెతన్యాహు మాత్రం వెనక్కి తగ్గడం లేదఅమెరికా తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చెప్తూనే, నెతన్యాహు ఏకంగా 10చోట్ల లెబనాన్‌పై వైమానిక దాడులు చేయించారు. వందలాది మం ది లెబనానీయన్లను పొట్టనపెట్టుకున్నారు. వేలాది మంది క్షత్రగాత్రులవడానికి కారణమయ్యారు. తద్వారా, యుద్ధంపై ఏ దేశం ఎలాంటి నిర్ణయం తీసుకుకున్నా, తాము మాత్రం యుద్ధోన్మాదాన్ని ఆపబోమనే సంకేతాలించ్చారు. తమ దారి తమదే అన్నట్లు ఒంటెద్దు పోకడ పోతున్నారు. 'ఎటర్నల్ డార్క్‌నెస్' పేరుతో ఇజ్రాయెల్ సైన్యం 50 యుద్ధ విమానాను రంగంలోకి దింపి10 నిమిషాల వ్యవధిలో 160 బాంబులను కురిపించింది. దాడుల కారణంగా బీరూట్, బెకా వ్యాలీ వంటి నగరాలు, పట్టణాల్లోని మౌలిక సదుపాయాలు నేలమట్టమయ్యాయి. వేలాది భవనాలు ధ్వంసమ య్యాయి. దాడుల్లో వందలాది మంది చనిపోగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. హెజ్బొల్లా స్థావరాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ ప్రకటిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం అమయాక ప్రజల ప్రాణా లు బలయ్యాయని లెబనాన్ ప్రభుత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ఇజ్రాయెల్ దాడులకు బదులిస్తాం : హెజ్బొలాఅమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందంపై హెజ్బొల్లా అసహనం వ్యక్తం చేసింది. ఈ ఒప్పందం కేవ లం ఇరాన్‌కు మాత్రమే పరిమితమని, లెబనాన్‌పై ఇజ్రా యెల్ దాడులను ఆ ఒప్పం దం ఆపలేదని పేర్కొంది. తమ భూభాగంపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు కొనసాగిస్తున్నంత కాలం తాము విశ్రమించేది లేదని స్పష్టం చేసిందిఆత్మాభిమానాన్ని కాపాడుకునేందుకు ప్రాణత్యాగానికైనా సిద్ధమని తేల్చిచెప్పింది. ఇరాన్‌తో కుదిరిన శాంతి చర్చల్లో లెబనాన్ ప్రయోజనాలను ప్రపంచ దేశాలు విస్మరించకూడదని డిమాండ్ చేసింది. ఇజ్రాయెల్ 'ఎటర్నల్ డార్క్‌నెస్' పేరుతో సామాన్య ప్రజలను చంపుతోందని తీవ్రమైన అభ్యంతరాలు వ్యక్తం చేసిందిహెజ్బొల్లాపై దాడులు ఆగవు: నెతన్యాహుఅమెరికా,– ఇరాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పందించారు. మెరికా తీసుకున్న నిర్ణయానికి తాము సంపూర్ణమైన మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఆ ఒప్పందం లెబనాన్‌కు వర్తించదని తేల్చిచెప్పారు. ఇరాన్ అణు, క్షిపణి, ఉగ్రవాద చర్యల నుంచి ఇతర దేశాలకు ముప్పు వాటిల్లకుండా అమెరికా చేస్తున్న ప్రయత్నాలను సమర్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇరాన్ హోర్ముజ్ జలసంధిని తెరిచేందు కు ముందుకు రావడం, ఇజ్రాయెల్‌తోపాటు గల్ఫ్ దేశాలపై కాల్పుల విరమణను స్వాగతిస్తున్నామని తెలిపారు.

## మొక్కజొన్న పంటకుగిట్టుబాటు దర కల్పించాలి

. రైతువద్ద ఉన్న జొన్నను ప్రభుత్వం కొనుగోలు చేయాలి

వంగర, డెక్కన్ న్యూస్: రైతులు పండించే మొక్కజొన్న పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని మండలానికి చెందిన మొక్కజొన్న రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. మొక్కజొన్న పంట అమ్మకానికి సిద్ధంగా ఉందని కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు, ప్రైవేట్ వ్యాపారులు ఇష్టారాజ్యంగా రైతులను నిలువుదోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతువద్ద ఉన్న మొక్కజొన్న పంటను ప్రభుత్వ మద్దతు ధరకు కొనాలని కోరారు. రబీ సీజన్లో మొక్కజొన్న నిబ్బరమైన పంట పండిందని రైతులు సంబరపడుతోన్న సమయంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు, వ్యాపారులు సిండికేట్ గా మారి మొక్కజొన్నను తక్కువధరకు రైతుల వద్దకొనుగోలు చేస్తోండడంతో రైతులు ఆందోళనపడుతున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ధరల స్థిరీకరణ నిధి నుంచి మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలని రైతులుడిమాండ్ చేస్తున్నారు . ప్రస్తుతం మండలంలోని వంగర, శివ్వాం, ఎం.సీతారాంపురం, తలగాం, ఋషింగి, చినరాజుల గుమ్మడ, రాజులగుమ్మడ, జేకే.గుమ్మడ, వీవీఆర్పేట, మద్దివలస, కొప్పరవలస, కొత్తవలస, బంగారువలస, కొండచాకరాపల్లి, కొప్పర, సంగాం, ఓనిఅగ్రహారం మద్దువలస, జగన్నాథవలస, బాగింపేట, మద్దువలస.శ్రీహరిపురం, శ్రీపురం ఆర్ ఆర్ కాలనీ, కిం జంగి ఆర్ ఆర్ కాలనీ, ఇరువాడ, మరువాడ, చె చంద్రంపేట, సీతాదేవిపురం, కొత్త మరువాడ, అరసా గ్రామాల్లో మొక్కజొన్న పంట వేలాది ఎకరాల్లో సాగుచేశారు. కొన్ని గ్రామాల్లో పంట చేతికొచ్చే సమయంలో ప్రస్తుత అకాళంగా వర్షాలు పడడంతో రైతులు ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లో ఆందోళన

## నాటుసారా తయారీ కేంద్రాలపై ఆంధ్రా-ఒడిశా పోలీసులు దాడులు



పాతపట్నం, : ఆంధ్రా–ఒడిశా సరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ కేంద్రాలు, అమ్మకాలపై పోలీసులు దాడులు చేసారు. శ్రీకాకుళం డిప్యూటీ కమీషనర్ డి. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రా రావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ సి. హెచ్. తిరుపతి నాయుడు ఆదేశాల మేరకు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ తో కలిసి బుదవారం పెద్దఎత్తున దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలోని ఆంధ్ర–ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామాలైన సింగుపూర్ , పెద్ద బురుజోల, చిన్న బురుజోల గ్రామాలపై అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సుపెరింటెండెంట్లు పి. రామచంద్ర కుమార్, పి. మురళి పర్యవేక్షణలో శ్రీకాకుళం జిల్లా లోని పాతపట్నం, పలాస, టెక్కలి స్టేషన్ హౌస్ ఆఫీసర్లు వారి సిబ్బంది శ్రీకాకుళం ఈ.ఎస్. టాస్క్ ఫోర్స్ ,పలాస ఏ.ఈ.ఎస్. టాస్క్ ఫోర్స్ఌ ఎన్ఫోర్స్మెంట్ విభాగం, ఒడిషా రాష్ట్రం లోని గజపతి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, పర్లాఖిముండి రేంజ్ ఇన్స్పెక్టర్, గజపతి జిల్లా మొబైల్ యూనిట్ ఇన్స్పెక్టర్, పర్లాఖిముండి ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బంది కలిసి సంయుక్తముగా దాడులు జరిపి సుమారు 10500 లీటర్ల పులిసిన మోహవా వూటను ధ్వంసం చేసారు. 1080 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకొని మూడు కేసులు నమోదు చేసినట్లు లో పాతపట్నం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోట కృష్ణారావు ఒకప్రకటనలో తెలిపారు.

# విశాఖ రేంజ్ పరిధిలోని జిల్లాల ఏఎస్ఐలు

## హెడ్ కానిస్టేబుల్స్ కు సబ్ ఇన్ స్పెక్టర్ పదోన్నతి కి ఎంపిక పరీక్షలు




(ప్రజాస్వామ్యం) విశాఖపట్నం (కైలాసగిరి), ఏప్రిల్ 08:లి విశాఖపట్నం రేంజ్ ఐజీ శ్రీ గోపినాథ్ జట్టి, ఐపీఎస్ గారి అధ్యక్షతన గత రెండు రోజులుగా జరుగుతున్న హెడ్ కానిస్టేబుల్ మరియు ఏఎస్ఐల ఎస్సై అర్హత పరీక్షలు నేటితో విజయవంతంగా ముగిశాయి.కైలాసగిరిలోని జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ మైదానంలో నిర్వహించిన ఈ పరీక్షల్లో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం సిటీ మరియు అనకాపల్లి జిల్లాలకు చెందిన అభ్యర్థులు తమ వృత్తిపరమైన నైపుణ్యాన్ని చాటుకున్నారుమొదటి రోజు వ్రాత పరీక్షలు పూర్తి చేసుకున్న 45 మంది అభ్యర్థులకు, నేడు అత్యంత కీలకమైన అవుట్-డోర్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారుపోలీసు క్రమశిక్షణకు అద్దం పట్టే డ్రిల్ ప్రదర్శనతో పాటు, వివిధ రకాల ఆయుధాలను అమర్చడం, వాటిని ప్రయోగించే విధానంపై అభ్యర్థుల సామర్థ్యాన్ని బోర్డు సభ్యులు పరిశీలించారునేర స్థల పరిశీలన ఒక నేరం జరిగినప్పుడు క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలను ఎలా సేకరించాలి, వేలిముద్రలు మరియు పాదముద్రలను శాస్త్రీయంగా ఎలా భద్రపరచాలి అనే అంశాలపై ప్రత్యక్ష పరీక్ష నిర్వహించారుఐజీ శ్రీ గోపినాథ్ జట్టి గారు మరియు బోర్డు సభ్యులు అభ్యర్థుల నిర్ణయాత్మక శక్తిని,



చట్టాలపై అవగాహనను మౌఖిక పరీక్ష ద్వారా పరీక్షించారు. ఇందులో మూడు నూతన చట్టాల నుండి ప్రశ్నలు అడిగారపరీక్షా ప్రక్రియను పర్యవేక్షించిన ఐజీ గారు మాట్లాడుతూ.. “పోలీస్ శాఖలో పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదు, బాధ్యత పెరగడం. నూతన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ప్రస్తుత కాలంలో అత్యవసరం” అని పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వారు త్వరలోనే ఎస్సై శిక్షణ నిమిత్తం ఎంపిక కానున్నారని బోర్డు సభ్యులు అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ మరియు 16వ బెటాలియన్ కమాండెంట్ శ్రీ ఎం.అరుణ్ బోస్ తెలిపారఈ ముగింపు కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణారావు, మన్మథరావు, రేంజ్ కార్యాలయ మేనేజర్ ఎం.బి.సూర్యారావు, ఏఏఓ ఎస్.నాగలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ జి.ఉషాశ్రీ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్తేజం

**వెంకంపేటలో క్రికెట్, పరుగు పందెం పోటీలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 8 : వృత్తిపరమైన బాధ్యతలతో నిత్యం ఒత్తిడితో పనిచేసే ఉద్యోగులకు క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్తేజం లభిస్తుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. జాతీయ సర్వే దినోత్సవం పురస్కరించుకుని పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామంలో బుధవారం ఘనంగా క్రీడా పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను ప్రారంభించి, క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. గ్రామంలో సీనియర్లు, జూనియర్లకు విడివిడిగా క్రికెట్ పోటీలతో పాటు అందరికీ పరుగు పందెం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. . సీనియర్ మరియు జూనియర్ విభాగాల్లో జరిగిన క్రికెట్ మ్యాచ్‌లు ఉత్కంఠభరితంగా సాగాయని, పరుగు పందెంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 10వ తేదీన జరగనున్న జాతీయ సర్వే దినోత్సవం రోజున బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల అందజేత ఉంటుందని అన్నారు. క్రీడా స్ఫూర్తిని చాటిన ప్రతి ఒక్కరినీ కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే మరియు భూరికార్డుల అధికారి ఎం.శ్రీనివాసరావు,స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సంధ్యారాణి



ప్రజాస్వామ్యం/సాలూరు ఏప్రిల్ 8: ఈరోజు మంత్రిగారి క్యాంప్ ఆఫీసులో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి సాలూరు నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ?9,87,512 విలువైన 11 చెక్కులను అందించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి .చెక్కులు అందుకున్న వారి వివరాలు.మండలం శ్రీనివాసరావు గారికి ?1,65,585 (13వ వార్డ్ , సాలూరు టౌన్)అల్లు ఈశ్వరరావు 44,368 (21వ వార్డ్, సాలూరు టౌన్)జమ్మూ రాము,88,210 (28వ వార్డ్ , సాలూరు టౌన్ )లచ్చుభూక్త పద్మావతి?32, 028(14వ వార్డ్ , సాలూరు టౌన్‌తాడివలా సగుణశేఖర్64,859 (7వ వార్డ్ , సాలూరు టౌన్ )జక్కు రాములు 67,470 (23వ వార్డ్ , సాలూరు టౌన్ )బూర్లి ప్రవీణ్ కుమార్,3,50,0729వ వార్డ్, సాలూరు టౌన్‌తిర్లింగి అక్షయ,15,000 (విశ్వనాధపురం, పాచిపెంట మండలం ఈదుబిల్లి అనురాధ గారికి ?60,637 (గురివినాయుడు పేట, పాచిపెంటనల్లమిల్లి శ్రీనివాసరెడ్డి గారికి ?48,237 (జూ.కొన వలస, పాచిపెంట మండలం కొండపల్లి జియాంష్,87,440 (పోరాం, మెంటాడ మండలంఆర్థిక సహాయం అందినందుకు మంత్రి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు.ఆరోగ్య సమస్యల సమయంలో సీఎం సహాయనిధి ఎంతో దోహదపడిందని, ప్రజల కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడునాయకత్వంలో ప్రతి పౌరునికి మద్దతుగా ప్రభుత్వం చర్యలు ఉంటాయని, పేదలను ఆదుకుంటామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

## అవంతిలో డ్రగ్ అవేర్‌నెస్‌పై అవగాహనా కార్యక్రమం




తగరపువలస, ప్రజాస్వామ్యం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల కోసం యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమము బుధవారం నిర్వహించారు. విజయ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్, ఈగల్ వింగ్ డిపార్ట్మెంట్ విచ్చేసి ఒత్తిడిని నిర్వహించడం మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని నివారించడంపై అవగాహన కల్పించారు. “మత్తుపదార్థాల దుర్వినియోగం ఒక నిశ్శబ్ద కిల్లర్, జీవితాలను, సమాజాలను నాశనం చేస్తుందని, డ్రగ్స్ మరియు ఆల్కహాల్ వ్యసనం, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక వినాశనం మరియు మరణానికి కూడా దారి తీస్తుందని చెప్పారు. మాదకద్రవ్యాలు వినియోగం యొక్క దుష్పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, ఇవి ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా వారి కుటుంబాలపై కూడా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమము ఎన్ఎస్ఎస్ ద్వారా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ, డైరెక్టర్స్ డా. ఏ. చంద్రశేఖర్, ఎస్. విశ్వ ప్రసాద్, ఎన్.ఎస్.ఎస ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి పట్నాయక్, గొండు చిన్నయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# మ్యుటేషన్స్ త్వరగా పూర్తిచేయాలి

**-----పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగంగా జరగాలి- జాయింట్ కలెక్టర్ - సేధు మాధవన్**







ప్రజాస్వామ్యం / విజయనగరం: జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ, రీ సర్వే, మ్యుటేషన్స్ వేగం గా పూర్తి చేయాలని జాయింట్ కలె క్టర్ సేధు మాధవన్ రెవిన్యూ అధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాసు పుస్తకాలు, రీసర్వే, 22 ఏ భూములు, పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్, ఎస్.ఐ.ఆర్, సెన్సస్ తదితర రెవెన్యూ అంశాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.. ఒక్క తప్పుకూడా లేకుండా పాసుపుస్తకాలను రూపొందించాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మ్యుటేషన్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే రెవిన్యూ రికార్డులు డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ప్రత్యేకంగా గుర్తించిన గ్రామాల్లో పట్టాదారు పాసుబుక్ లలో లోపాలు సరిదిద్ది నూరుశాతం తప్పులు లేని పుస్తకాలు భూ యజమానులకు అందించాలని తెలిపారు. పి జి ఆర్ ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలలో వచ్చిన అర్జీ లను త్వరగా పరిష్కారం చేయాలని, రీ ఓపెన్ అయిన అర్జీ లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అర్జీదారునితో మాట్లాడాలన్నారు. జాయింట్ ఎల్ పి ఎం సమస్యను జూన్ లోగా పరిష్కరించాలని, రికార్డు లు సరిచేయాలని తెలిపారు. రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన పిటీషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమానికి సంబంధించి మ్యాపింగ్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.

**జిల్లాలో గ్యాస్ కొరత లేదు :**

జిల్లాలో ఎల్ పి జి కొరత లేదని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మండల నోడల్ అధికారులుగా తహసీల్దార్ లు గ్యాస్ ఏజెన్సీలలో తనిఖీ లు నిర్వహించాలని తెలిపారు. బుకింగ్ సీరియల్ ప్రకారంగా మాత్రమే గ్యాస్ డెలివరీ చేయాలని, అవకతవకలకు పాల్పడే ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా బుక్ చేసుకున్న వారికి ముందుగా డెలివరీ ప్రాతిపదికన సిలిండర్లు అందించాలని, ప్రస్తుతం ఏడు రోజుల వ్యవధిలో డెలివరీ జరుగుతున్నదని, అంతకుమించి వెయిటింగ్ ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి గ్యాస్ అందించాలని తెలిపారు. పాఠశాలలు సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, వసతి గృహాలు మొదలగు వాటికి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ సత్తిబాబు , ఆర్.డి.ఓ లు , తహసిల్దార్లు పాల్గొన్నారు

## ఇష్టమొచ్చినట్టు రోడ్లు తవ్వేస్తారా

**అండర్ గ్రౌండ్ కేబుల్ పనులపై గంటా ఆగ్రహం**




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం ఇష్టం వచ్చినట్టు రోడ్లు తవ్వేసి వదిలేస్తారా! మీ నిర్వాకానికి ప్రజలందరూ ఇబ్బంది పడుతూ ఉండాలా!? అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ కాంట్రాక్టర్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎం పాలెంలో విద్యుత్ కేబుల్స్ కోసం గొయ్యిలు తీసి వదిలేసిన ప్రాంతాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. నగరంలో కేబుల్స్ కోసం తవ్వేసిన గోతులను నెలల తరబడి వదిలేస్తున్నారని, ప్రజలు నడవడానికి.. వాహనాల మీద వెళ్లడానికి అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. 15 రోజుల్లో పూడ్చగలిగితేనే గోతులు తీయాలని, ఊరంతా తవ్వి నచ్చినప్పుడు పనులు పూర్తి చేస్తామంటే కుదరదని స్పష్టం చేశారు. సామర్థ్యాన్ని మించి పనులు ప్రారంభిస్తే ఇలానే ఉంటుందని అసహనం వ్యక్తం చేశారు. పీఎం పాలెంలో గొయ్యి తవ్వి నెల రోజులు దాటిపోయిందని, ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఇష్టానుసారం తవ్వేసి వదిలేసినా.. గొయ్యి సరిగా కప్పకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలను ఇబ్బందుల పాల్చేస్తున్న ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకో వాలని జీవీఎంసీ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడును.. ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం నాయుడును ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కిరణ్ కుమార్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, మాన్యాల సోంబాబు, గరే గుర్నాథ్, లొడగల అప్పారావు, జానకిరామ్, కానూరు అచ్యుతరావు, పాసి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన**

## రాదాకృష్ణ క్షమాపణ చెప్పాలి

**డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ డిమాండ్**



తగరపువలస,ప్రజాస్వామ్యం జర్నలిజం ముసుగులో అసత్యాలు ప్రచారం చేస్తూ, విలువలను తుంగలో తొక్కిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఎండీ వేమూరి రాధాకృష్ణపై ఏపీ వ్యాప్తంగా నిరసనాగ్రహాలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ విమర్శలు చేయలేక, వ్యక్తిగత దూషణలకు దిగుతూ మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఆయన రాసిన ‘చెత్తపలుకు’ రాతలు దౌర్భాగ్యమని వైఎస్ఆర్ సిపి భీమిలి నియోజకవర్గం మహిళా అద్యక్షురాలు డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ మండిపడ్డారు. వైఎస్ఆర్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలను తప్పుగా చిత్రీకరిస్తూ, కుటుంబ సంబంధాలను, ఆడవాళ్ల గౌరవాన్ని రాజకీయాల్లోకి లాగడం రాధాకృష్ణ నైచ్యానికి పరాకాష్ట అని నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. “మీ ఇంట్లో కూడా ఆడవాళ్లు ఉన్నారు.. గుర్తుపెట్టుకో రాధాకృష్ణ” అంటూ ప్రశాంతి పట్నాయక్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా మహిళలను ఎవరైనా అవమానపరిస్తే క్షమించేది లేదని చెప్పిన నారా లోకేష్ ఇప్పుడు రాధా కృష్ణపై ఎటువంటి చర్యలు చెప్పడతావో అని యావత్తు తెలుగుజాతి మహిళా లోకం ఎదురుచూస్తుందని అన్నారు. మహిళలకు భేషరతుగా క్షమాపణ చెప్పని ఎడల మహిళలు ఆత్మస్థైర్యం, మహిళా శక్తి ఏంటో నీవు చవి చూస్తావని రాధాకృష్ణ కు హెచ్చరించారు.

# ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు కలగకూడదు

**జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి**



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, ఏప్రిల్ 8 : రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను మరియు డీలర్లను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన-ఎరువుల డీలర్లు, రైస్ మిల్లర్లు మరియు రైతు ప్రతినిధులతో ఆయన సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందుబాటులో ఉంచాలి. నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అవసరానికి తగినంత ఎరువుల నిల్వలను సిద్ధం చేసుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించే డీలర్లపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైస్ మిల్లర్లు చురుకైన పాత్ర పోషించాలని, రైతులకు చెల్లింపుల విషయంలో ఎటువంటి జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు.విత్తనాలు మరియు ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని, ఎక్కడా అధిక ధరలకు అమ్మకూడదని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ మండలాల నుంచి వచ్చిన డీలర్లు, మిల్లర్లు మరియు రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శుభ్రత "కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర్ రెడ్డి

ప్రజాస్వామ్యం/పార్వతీపురం ఏప్రిల్ 8:గ్రామాల్లో చెత్త కనిపించరాదు.మురుగునీటి నిల్వలు ఉండరాదు.ఇంటింటికీ సోక్ పిట్స్ కట్టించడం లక్ష్యశీ.మరుగుదొడ్డి లేని గృహం ఉండరాదు.ఆరుబయట మల విసర్జన చేసే వారికి జరిమానా విధించాలికాలపరిమితిలోగా సీసీ రోడ్లు పాడైతే సమాచారం ఒదించాలి.వేసవిలో మంచి నీళ్ల ట్యాంకర్ అవసరం రాకూడదు.జలధార, జలహారతి కింద చెరువులు శుభ్రం, పరిరక్షణ.రైతన్నా మీకోసం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలి."మన మిత్ర"వాట్సాప్ అప్లికేషన్‌ను ప్రతి పౌరుడు వినియోగించుకోవాలిగ్రామ స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం కావాలి.గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు ప్రాధాన్యత.గ్రామ శ్రేయోభిలాషులుగా ప్రభుత్వ అధికారులు. జిల్లాలోని గ్రామాలన్నింటినీ పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'శుభ్రత' అనే వినూత్న ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి నిర్ణయించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలను మార్చడమే కాకుండా, ప్రజల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ పారిశుధ్య కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువత, మహిళా సంఘాలు మరియు పెన్షనర్లు ఇలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తద్వారా గ్రామాల్లో చెత్త ఎక్కడా కనిపించరాదని, అయినప్పటికీ చెత్త కనిపిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమీపంలోని చర్చి వీధిలో గల సామాజిక భవనంలో గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయాలనే సంకల్పం ఉంటే అభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరని తెలిపారు. ఐదు లేదా ఆరు గ్రామాలను ఒక క్లస్టర్‌గా విభజించి, అన్ని గ్రామాల పారిశుధ్య కార్మికులను మరియు వనరులను ఒకే గ్రామంలో కేంద్రీకరించి పూర్తిస్థాయిలో క్లీనింగ్ చేయించాలని అన్నారు. ఈ డ్రైవ్‌ను ఒక వారం రోజుల పాటు నిర్వహించి, ప్రణాళికాబద్ధంగా గ్రామాలన్నింటినీ శుభ్రం చేయాలని అధికారులకు సూచించారు. చెత్తను పడితే అక్కడ వేయడం తప్పని, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని చాటిచెప్పేలా బ్యానర్లు మరియు సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలన్నారు. కేవలం పారిశుధ్య కార్మికులే కాకుండా ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాన్ని తామే శుభ్రం చేసుకోవాలని కోరారు. పది మందికి సహాయం చేయడంలోనూ, వృత్తిని బాధ్యతగా నిర్వహించడంలోనూ లభించే తృప్తి ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు. అలాగే గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ఎక్కడా చెత్తాచెదారం కనిపించకూడదని కలెక్టర్ ఆదేశించారు. ఇది ప్రతి అధికారి కనీస బాధ్యత అని, అభివృద్ధి పనుల్లో విఫలమైన వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. "మంచిగా చెప్పే సమయం అయిపోయిందని, ఇక చర్యలే ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. వచ్చే సోమవారం నుండి స్పెషల్ ఆఫీసర్లు ప్రతిరోజూ తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించాలి. అక్కడి పరిస్థితులను వీడియోలు తీసి ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను నేరుగా తన మొబైల్ నంబర్‌కు మెసేజ్ ద్వారా పంపవచ్చని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికీ సోక్ పిట్స్ కట్టించడం లక్ష్యఓ కావాలని, అదేవిధంగా మరుగుదొడ్డి లేని గృహం ఉండరాదని స్పష్టం చేశారు. ఉన్న మరుగుదొడ్లను వినియోగించుకోవడంతో ఆటు అవసరమైన గృహాలకు, పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు కొత్తగా మంజూరుచేస్తామన్నారు. గ్రామాల్లో ఆరుబయట మల విసర్జన చేసే వారికి జరిమానా విధించాలని, అటువంటి వారిని అవగాహన కల్పించి మరుగుదొడ్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. సీసీ రోడ్ల కాలపరిమితి 30 ఏళ్లు అని, ఈలోగా సీసీ రోడ్లు పాడైతే సమాచారం అందించాలని అన్నారు. తద్వారా సంబంధిత కాంట్రాక్టర్లతో ప్యాచ్ వర్కులు చేయించాలని, చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని సూచించారు. జిల్లాలో భూగర్భ జలవనరులు పుష్కలంగా ఉన్నాయని, అందువలన వేసవిలో ఎక్కడా నీటి సమస్యలు తలెత్తరాదని, మంచి నీళ్ల ట్యాంకర్ అవసరం రాకూడదని అన్నారు. తాగునీటి సమస్యలను ముందుగానే గుర్తించాలని, బోర్ల వద్ద రీచార్జ్ పిట్స్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యలను స్వీకరించేందుకు ప్రతి గురువారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించాలన్నారు. రెవెన్యూ, పెన్షన్లు మరియు ఇతర పౌర సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను అక్కడికక్కడే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క సమస్య కూడా గ్రామాన్ని దాటి పైస్థాయికి రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదని భావించే ప్రజల కోసం అవసరమైతే కలెక్టర్ ప్రత్యేకంగా లిఫోన్-ఇన్ లేదా వీడియో కాల్‌లి కార్యక్రమాన్ని అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు. బాధితులతో లేదా రైతులతో తానే స్వయంగా మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. సామాన్యుడు తన సమస్య చెప్పుకోవడానికి డబ్బులు ఖర్చు పెట్టుకుని జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని, మీ గ్రామంలోనే మీ సమస్యకు పరిష్కారం లభించాలన్నారు. అధికారుల పనితీరులో మార్పు రాకపోతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు సచివాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, వారి సమస్యలను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేసేలా ప్రోత్సహించాలని, దీనికోసం మీకోసం వెబ్‌సైట్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారంతో కూడిన 'గ్రామ ప్రొఫైల్'ను ఖచ్చితంగా నిర్వహించాలని, అందులో ఇళ్ల సంఖ్య, అందుబాటులో ఉన్న వసతులు వంటి వివరాలు స్పష్టంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన తర్వాత వచ్చే పని ఒత్తిడిని అధిగమించడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. విధులను కేవలం బాధ్యతగా కాకుండా, ఇష్టంతో నిర్వహించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థాయిలోని వి.ఆర్.ఓ, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి విన్నపాన్ని సంతృప్తికరంగా పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకే చేరవేసే లక్ష్యంతో రూపొందించిన "మన మిత్ర" వాట్సాప్ అప్లికేషన్‌ను ప్రతి పౌరుడు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పౌరుని మొబైల్‌లో "మన మిత్ర" నంబర్‌ను పిన్' చేయించాలన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు కేవలం కంప్యూటర్లకే పరిమితం కాకుండా, ప్రజలందరికీ ఈ యాప్ ద్వారా సేవలు అందేలా సమన్వయం చేయాలని, యాప్ ద్వారా లభించే వందలాది సేవలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించాలని తెలిపారు.జలధార, జలహారతి కింద చెరువులను శుభ్రం చేయడంతో పాటు, ఆక్రమణకు గురైన వాటిని పరిరక్షించాలన్నారు. రైతన్నా మీకోసం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని, అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అసిస్టెంట్లు ప్రతి రైతు వద్దకు వెళ్లి వారు సాగు చేస్తున్న పంటల గురించి తెలుసుకోవాలని, సోక్ పిట్స్, హార్వెస్టింగ్ పిట్స్ ఏర్పాటుపై అవగాహన కల్పించడంతో పాటు, రైతులకు లాభదాయకమైన ఉద్యానవన పంటల వైపు మళ్లించేలా ప్రోత్సహించాలన్నారు.ఈ సదస్సులో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా పంచాయతీ అధికారి టి. కొండలరావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు






## నివాసం ఉన్న చోట మాకు ఇంటి పట్టాలు ఇవ్వాలని అన్యాయం కోలని వాసులు ఎమ్మార్వో కు వినతి



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి మండలం తాళ్లవలస పంచాయతీ అన్యాయం కోలని లో నివాసం ఉంటున్న కోలని వాసులు బుధవారం తాము నివాసం ఉంటున్న చోట ఇంటి స్థలాలు కేటాయించి పట్టాలు ఇవ్వాలని స్థానిక ఎమ్మార్వో ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోలనీ వాసులు మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సర్వే నంబర్ 117/2 లో పూరి గుడిసెలు వేసుకుని సుమారు 30 కుటుంబాలు నివసి స్తున్నామని, కాని అధికారులు ఇంతవరకు పట్టాలు జారీ చేయ డం గాని, ఇంటి పన్నులు గాని వేయలేదని అన్నారు. పట్టాల కోసం రాజకీయ నాయకులు చుట్టూ తిరిగినా ప్రయోజనం కలగ లేదని, కానీ ఇటీవల ఇదే గ్రామం ప్రభుత్వ భూమిలో అనది కారంగా సుమారు 60 కి పైగా ఇళ్ళ నిర్మాణాలు చేపడుతున్న రెవిన్యూ అధికారులు అటువైపు చూడకపోవడం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. గత 25 ఏళ్లుగా ఉన్న మాకు లేని అనుమతులు వారికి ఎలా ఇచ్చారని ఎమ్మార్వో ను నిలదీశారు. 117/2 సర్వే నంబర్ లో వీలుకాకపోతే తాళ్లవలస గ్రామంలో మరో సర్వే నంబర్ లోనైనా తమకు పట్టాలు ఇప్పించి న్యాయం చేయాలని ఎమ్మార్వో ను కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్డమ్మ, బర్నికాన రామయ్యమ్మ, ఇప్పిలి రమణ, గొలగాని ఈశ్వర్, కుంచమ్మ, గౌరి పాల్గొన్నారు.

## హెచ్‌పీవీ వ్యాక్సిన్‌పై అపోహాలు వద్దు

### ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం/ప్రజాస్వామ్యం హ్యూమన్ పాపిల్లోమా వైరస్ ఇన్ఫెక్షన్ అనే కాన్సర్ వ్యాధి నుంచి రక్షించేందుకు పద్నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక తప్పనిసరిగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేయించుకోవాలని ఆనందపురం మండలం వేములవలస గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఆడపిల్లల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ వ్యాక్సిన్‌పై కొందరిలో ఉన్న అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనల మేరకు ముందుకు రావాలని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజారోగ్య రంగం బలోపేతానికి అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. అలాగే విద్యా, ఆరోగ్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి నారా లోకేష్ ప్రోత్సాహంతో బాలికల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడుతున్నాయని పేర్కొన్నారు. ఆరోగ్యంపై అపోహలు, అనవసర భయాలు పక్కన పెట్టి ప్రభుత్వ సూచనల మేరకు వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చని ఆయన స్పష్టం చేశారు.

## రైతుల సంక్షేమం కోసం ఆధునిక వ్యవసాయ పరికరాలు

### రైతుల సంక్షేమం కోసం ఆధునిక సదుపాయాలు అందించడం మా ప్రధాన లక్ష్యం" --- కిమిడి నాగార్జున ఈఈఎస్ఎల్ మధ్య ఒప్పందాలు



(ప్రజాస్వామ్యం) విజయనగరం, ఏప్రిల్ 8:జిల్లాలో రైతులకు ఆధునిక వ్యవసాయ పరికరాలను అందిచటమే లక్ష్యమని విజయనగరం జిల్లా డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు బుధవారం మినిస్టరీ ఆఫ్ పవర్ అనుబంధ సంస్థ ఈఈఎస్ఎల్ (జుజూూా) ప్రతినిధులతో డిసిసిబి కార్యాలయంలో నాగార్జున సమావేశమై పలు అంశాలపై చర్చించారుఈ సమావేశంలో డిసిసిబి -- ఈఈఎస్ఎల్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందాలు (మీొఖలు) చేసుకున్నామని తెలియజేసాంఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతరైతులకు అవసరమైన వ్యవసాయ పరికరాలను డిసిసిబి మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీలు) ద్వారా అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారుఈ పరికరాల వినియోగంతో రైతుల ఖర్చులు తగ్గి, ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నార రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరువ చేయడం, వ్యవసాయ రంగంలో ఆధునీకరణ తీసుకురావడం లక్ష్యంగా నిర్ణయించారుఈ కార్యక్రమంలో ఈఈఎస్ఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ అనిల్ కుమార్ చౌదరి, డిసిసిబి సీఈఓ జప్త. ఉమామహేశ్వరరావు, జనరల్ మేనేజర్లు వాసు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గొట్టూరు స్కూలు బిల్డింగ్ స్లాబ్ వెంటనే వెయ్యాలి



ప్రజాస్వామ్యం/పాచిపెంట ఏప్రిల్ 8: పాచిపెంట మండలం గొట్టూరు గిరిజన గ్రామంలో స్కూల్ బిల్డింగ్ కట్టి స్లాప్ వేయలేదని దీనివలన వర్షం వచ్చినా ఎండలెక్కిన విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు తెలిపారు. స్థానిక గిరిజనుడు సొయ్యారి శ్రీరామ్ తో కలిసి సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రెండు రోజులపాటు పడిన వర్షాలు వలన స్లాబ్ లేకపోవడం వలన స్కూలు మొత్తం నీటితో నిండి పోయిందని

### బడి పిల్లలకు ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి: సిఐటియు డిమాండ్

స్కూలు పిల్లలు ఎక్కడ కూర్చోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని ఇప్పుడు ఎండ ఈరోజు తీవ్రంగా ఉన్న కారణంగా నీడ ఎక్కడుందో అని పిల్లలు వెతుక్కుంటూ వెళుతున్న పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పుకోలేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు పత్రికల్లో వచ్చిన స్పందించిన అధికారులు. ప్రభుత్వాలు కూడా దీని మీద స్పందించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. దాదాపు ఈ ఏజెన్సీ గిరి శిఖర గ్రామంలో 50 మంది పిల్లలు వరకు చదువుకుంటున్నారని ఇంత ప్రాధాన్యత కలిగినటువంటి ఈ స్కూలు పట్ల ఇంత నిర్లక్ష్య ద్వారాని మంచిది కాదని వెంటనే కలెక్టర్ గారు, ఐటీడీఏ పీవో, విద్యా ఉన్నతాధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరుతున్నాము.దీని వెంటనే స్పందించాలి లేదంటే ఈ యొక్క సమస్య మీద భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపిన సిఐటియు నాయకులు తెలిపారు.

## సోషలిస్టు క్యూబాకు అండగా నిలుద్దాం

### పలు చోట్ల సంఘీభావ నిధి సేకరించిన సిపిఎం బృందం



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం సోషలిస్టు క్యూబా దేశాన్ని మానవతా దృక్పథంతో ఆదుకోవాలని, అక్కడి ప్రజలకు ఆర్థికంగా సహకరించాలని సిపిఎం భీమిలి జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎస్.ఎన్. మూర్తి, ఎస్.అప్పల నాయుడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆ దేశం పై అమెరికా ఆంక్షలు, నిర్బంధాలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పార్టీ పిలుపు మేరకు బుధవారం భీమిలిలో క్యూబా సంఘీభావ నిధి సేకరించారు. స్థానిక ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలు, సాధారణ ప్రజలు, వివిధ స్థాయిల అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు గుజ్జు నరసింగరావు పాల్గొన్నారు.

### లలిత కళలలో సత్తా

## చాటిన గీతం విద్యార్థులు



భీమునిపట్నం, ప్రజాస్వామ్యం ఇంజనీరింగ్, సైన్స్ ప్రయోగశాలలో సాంకేతిక పరికరాలతో, కంప్యూటర్‌లతో నిత్యం తలమునకలై కనిపించే విద్యార్థులు అందుకు భిన్నంగా గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మరియు సోషల్ సైన్సెస్ లోని ఫైన్ అండ్ ఫెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా పరిణామ పేరిట నిర్వహిస్తున్న సాంస్కృతిక ఉత్సవంలో తమ సత్తాను చాటారు. గీతం విశ్వవిద్యాలయంలో బుధవారం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు అందజేశారు. గీతం విశాఖ, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు ఇంజనీరింగ్ వంటి వృత్తి విద్యలు అభ్యసిస్తూనే సంగీతం, నృత్యం, చిత్రకళ వంటి సంప్రదాయ కళలలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పలువురు విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన, శాస్త్రీయ సంగీత కచేరీ, చిత్రకళా ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### తలసేమియా పిల్లలకు

## అండగా బన్నీ అభిమానులు

. అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

విజయనగరం, : విజయనగరం జిల్లా అల్లు అర్జున్ ఫాన్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అరుణ్ (బన్నీ) ఆధ్వర్యంలో నటుడు అల్లు అర్జున్ జన్మదినోత్సవం సందర్భంగా బుదవారం ఎన్. వి ఎన్. బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రతి 21 రోజులకు రక్త మార్పిడి అవసరమైన తలసేమియా బాధిత చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిబిరంలో విజయనగరం జిల్లా వ్యాప్తంగా అల్లు అర్జున్ అభిమానులు , యువత పెద్ద ఎత్తున పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ముందుకు వచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తమ అభిమాన హీరో అల్లు అర్జున్‌పై ఉన్న ప్రేమను సేవా కార్యక్రమం ద్వారా వ్యక్తం చేసినందుకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి, ముఖ్యంగా రక్తదానం చేసిన దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022